

టిడిపిలో పలువురు చేరిక

నెల్లూరు సిటీ : రాష్ట్రం అభివద్ధి చెందాలన్నా.. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, వెలగచెట్టు సంగానికి చెందిన షేక్ మస్తానీ, షేక్ బీబీజాన్, షేక్ అజీర, షేక్ సుబేదా, షేక్ బషీర్, వై.అజయ్, పి.శివ, ఎమ్. భాస్కర్, 30వ డివిజన్ వైయస్సార్ నగర్ కు చెందిన దర్గా బాబు, షేక్ మస్తాన్, 22వ డివిజన్ ఎన్జీవో కాలానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ యాదవ్, రమేశ్ యాదవ్, అలాగే 26వ డివిజన్ కేశవుల నగర్ కు చెందిన బి శివ, కే రవి వారి మిత్రబందం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు ఊటుకూరు దత్తాత్రేయ, పంట్రంగి అజయ్, ఉయ్యాల రవీంద్ర, సుధాకర్ రెడ్డి ఉన్నారు.

వైసిపి పరిస్థితికి కారకులెవరు..!

వైసిపికి రాష్ట్రంలో బలమైన కేంద్ర నెల్లూరు. నెల్లూరు పెద్దారెడ్ల మొత్తం గత ఎన్నికల సమయంలో ఆపార్టీ వెంట నడిచారు. టిడిపికి కనీస పదవులు దక్కకుండా చావుదెబ్బకొట్టారు. 2019 ఎన్నికల్లో రెండు ఎంపి, జెడ్పి ఛైర్మన్, నెల్లూరు మేయర్, మున్సిపల్ ఛైర్మన్లు, పది మంది ఎంఎల్ఎలు, 46 ఎంపిపి, 46 జెడ్పిటిసి, సర్పంచ్లు, ఎంపిటిసి, దాదాపు 98 శాతం పదవులు వైసిపి దక్కించుకుంది. కడప తర్వాత అపార్టీకి బలమైన కేంద్రం నెల్లూరే. 2024 ఎన్నికల సమయానికి మొత్తం రివర్స్ అయినట్లు కనిపిస్తోంది. నెల్లూరు పెద్దారెడ్లు వైసిపికి దూరమౌతున్నారు. ఏడు చోట్ల వైసిపిని వీడి టిడిపి వైపు వెళ్తున్నారు. ఈ పరిస్థితికి కారాణం ఎవరు. ముఖ్యమంత్రి నిర్లక్ష్యమా ? స్థానిక నేతల మధ్య సమన్వయ లోపమా ? ఏది ఏమైనా వైసిపి నేతలు, కార్యకర్తలు అయోమంలో ఉన్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవి విషయంలోనూ ఉత్కంఠ నెలకుంది..

- -ఉమ్మడి జిల్లాలో ముఖ్యనేతలు పక్కకు..
- -ఊహించని షాక్లో నేతలు, కార్యకర్తలు
- -జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఎవరికి?

ఆనం రామనారాయణరెడ్డి, ఎంఎల్ఎ

కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి , ఎంఎల్ఎ

వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎంపి

మేకపాటి చంద్రశేఖర్రెడ్డి ఎంఎల్ఎ

వరప్రసాద్, ఎంఎల్ఎ

ఎం మహీధర్రెడ్డి, ఎంఎల్ఎ

అనిల్కుమార్ యాదవ్, ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి 2019 ఎన్నికల్లో జిల్లా ప్రజలతోపాటు, నేతలు వెంట నిలిచారు. తిరుగులేని శక్తిగా వైసిపి ఎదిగింది. ప్రతిపక్ష టిడిపి కోలుకోలేని స్థితికి వెళ్లిపోయింది. 2024 ఎన్నికల్లో టిడిపి పరిస్థితి ఎలా ఉంటుంది. అనే అనేక అనుమానాలు నిన్నటి వరకు ఉన్నాయి. ఇప్పుడు ఒక్కసారిగా జిల్లా రాజకీయ ముఖచిత్రమే మారిపోయింది. గత ఎన్నికల్లో కీలకంగా ఉన్న ముగ్గురు ఎంఎల్ఎలు ఒక్కసారిగా వైసిపికి షాక్ ఇచ్చారు. వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఉదయగిరి ఎంఎల్ఎలు ఆపార్టీకి గుడ్బై చెప్పారు. ఇది ఆపార్టీకి గట్టి దెబ్బే. ఈ పరిణామాల నుంచి పార్టీ అధిష్టానం పాఠాలు నేర్చుకుంటుందని అందరూ భావించారు. పరిస్థితులను చక్కపెట్ట కపోగా నిర్లక్ష్యం చేశారనే విమర్శలున్నాయి. ముగ్గురు ఎంఎల్ఎలు టిడిపి గూటికి చేరారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో నెల్లూరు ఎంఎల్ఎ పి. అనిల్కుమార్యాదవ్ను నర్స రావుపేటకు పంపారు. ఇంతటితో ఆగకుండా నెల్లూరు నగర టికెట్ విషయంలో ఆపార్టీ అధ్యక్షుని మాటను పరిగణంలోకి తీసుకోకుండా అనిల్కుమార్ ప్రతి పాదించిన వ్యక్తికి బాధ్యతలు ఇవ్వడంతో పార్టీలో పెద్ద దుమారమే రేగిన విషయం తెలిసింది. ఎంపి , పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్థికంగా పార్టీకి సహకరించే వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి వైసిపిని వీడిన విషయం తెలిసిందే. ఆయన టిడిపిలో చేరుతున్నారు. ఇదిలా ఉంటే కందుకూరులో బలమైన గ్రూపు కలిగిన ఎంఎల్ఎ మహీధర్రెడ్డిని పక్కన పెట్టి బయట నియోజకవర్గం నుంచి అభ్యర్థిని పెట్టారు. గూడూరులో సిట్టింగ్ ఎంఎల్ఎ వరప్రసాద్ను పక్కనపెట్టి మురళీధర్కు అవకాశం ఇచ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఎడుగురు ఎంఎల్ఎలు, ఎంపిని వైసిపి అధినేత పక్కన పెట్టారు. ఒక్కసారిగా జిల్లా రాజకీయం మారిపోయింది. వైసిపికి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ పరిణా మాలు ఆపార్టీ నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అందోళన నెలకుంది....

నిర్లక్ష్యమా...అతివిశ్వాసమా...!

2019 ఎన్నికల నాటి పరిస్థితులకు ప్రస్తుత పరిస్థితులకు వైసిపిలో పూర్తి స్థాయిలో మార్పు కనిపిస్తోంది. గత ఎన్నికల సమయంలో జగన్మోహన్రెడ్డి ప్రభావమే ఎక్కువని చెప్పకతప్పదు. అటు తర్వాత పార్టీలో నెలకున్న పరిస్థితులను ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నిర్లక్ష్యం చేశారని ఆపార్టీ నేతలంటున్నారు. నియోజ కవర్గాల్లో తలెత్తే సమస్యను పరిష్కరించడానికి కనీస చొరవ చూపలేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు. కావలి, నెల్లూరు నగరం, గూడూరు, వెంకటగిరి, ప్రాంతాల్లోని విభేదాలను పట్టించుకోలేదని విమర్శలున్నాయి. నెల్లూరు నగరంలో నెలకున్న అనిల్కుమార్యాదవ్, రూప్కుమార్ యాదవ్ వివాదాన్ని పెద్దగా పట్టించుకోకపోవడంతో సీరియస్ అయ్యిందని తెలుస్తోంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, అనిల్కుమార్యాదవ్ వివాదాన్ని లైట్గా తీసుకున్నారని సమాచారం. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ ముఖ్యనేతల మధ్య సమన్వయం ఏ మాత్రం లేదు. ఒకరి మాట ఒకరు పట్టించుకోని పరిస్థితి. ఆపార్టీ అధిష్టానం ఎంఎల్ఎనే నియోజకవర్గానికి బాస్. అక్కడ ఎవ్వరూ జోక్యం చేసుకోవద్దు చెప్పడంతో ఎవరికి వారి వారే అన్నట్లు వ్యవహరించారు. మంత్రులు ఎన్నికైనా వారి వారి నియోజకవర్గానికి మాత్రమే మంత్రిగా వ్యవహరించారు. జిల్లా నాయకత్వంపై ఒక్కరికి పట్టు లేకుండా పోయింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అతి విశ్వాసం ఒక కారణంగా నేతలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో తన బొమ్మతోనే విజయం సాధించారని, ఈ దపా సంక్షేమ పథకాలు ఎక్కువ ప్రవేశపెట్టడం ద్వారా మరింత ఎక్కువ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి అతి విశ్వాసం ప్రదర్శిస్తున్నారేనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. వైసిపి పరిస్థితి జిల్లాలో దయనీయంగా , దారుణంగా మారింది. పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలకు సరైనా నేత కనిపించడం లేదు. రానున్న రోజుల్లో పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి..

గ్రూప్ -2 పరీక్ష ప్రశాంతం

80 సెంటర్లలో నిర్వహణ - 84.21 శాతం హాజరు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 80 సెంటర్లలో 23,908 మందికి గానూ 20,133 మంది హాజరయ్యారు. 3,775 మంది గైర్హాజరయ్యారు. మొత్తం హాజరు శాతం 84.21 ఉంది. ఎస్పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ సెంటర్లలో జరిగిన గూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు అడిషినల్ ఎస్పి సిహెచ్ సౌజన్య పేర్కొన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్ష సందర్భంగా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పోలీసు అధికారులు, సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు కనీస సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ పూర్తి చేశామన్నారు. ట్రెజరీ, సర్వోదయ, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, విఆర్ పిజి కాలేజ్, ఆల్ హుదా పాలిటెక్నిక్ కళాశాల మొదలగు కళాశాలల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి సూచనలు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే దుకాణాలను జెరాక్స్, సెంటర్లను మూసివేయించారు.

పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎఎస్పి

వైసిపి కాంట్రాక్టర్లు కన్నీళ్లు పెడుతున్నారు...!

రెండేళ్ల నుంచి బిల్లులు ఇవ్వరా.. - టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : వైసిపిని నమ్ముకొని ఆపార్టీ నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాపితంగా 99 శాతం పనులు చేశారని, రెండు, మూడేళ్ల నుంచి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్ర వ్యాపితంగా ఆపార్టీనేతలు, కార్యకర్తలే రైతు బజార్లు, సచివాలయాలు, ఇతర పనులు చేశారన్నారు. రెండు ,మూడేళ్ల నుంచి బిల్లులు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో మూడు కంపెనీలకు మాత్రమే బిల్లులు ఇచ్చారన్నారు. వారు తప్ప రాష్ట్రంలో కాంట్రాక్టర్లు ఎవ్వరూ లేరా అని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దలకు డబ్బులు ఎవరైతే ఇస్తారో వారికి మాత్రమే ప్రభుత్వం బిల్లులు ఇస్తుందని విమర్శించారు. రెవెన్యూ కలెక్షన్లు నుంచి కాంట్రాక్టర్లుకు బిల్లులు ఇస్తారా అన్నారు. విద్యుత్ శాఖలో జీతాలు నిలుపుదల చేసి, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సన్నిహితులకు ఎలా బిల్లులు చెల్లిస్తారని ప్రశ్నించారు. వైసిపి నేతలు, కార్యకర్తలకు వెంటనే బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిల్లులు ఇవ్వకుండా సిద్ధం అంటూ సభలు పెడుతున్నారన్నారు. వైసిపి నేతలు అప్పులపాలై, రోడ్లు మీద తిరుగుతున్నారన్నారు. కాంట్రాక్టర్లుకు వరుస మార్గంలో బిల్లులు ఇవ్వకుండా అడ్డగోలులగా బిల్లులు ఇస్తున్నారని విమర్శించారు. ముగ్గురు కాంట్రాక్టర్లుకు మాత్రమే బిల్లులు ఇస్తారని, వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఇవ్వారా అన్నారు. టిడిపి అభ్యర్థులను ప్రకటించిందని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి సుబ్బారెడ్డి ఇటీవల చేసిన ప్రకటన ఆపార్టీ నేతల్లో అయోమయం ఏర్పండిందన్నారు. సమన్వయం కర్తలు అభ్యర్థులు కాదని చెప్పడం చూస్తే ఆపార్టీ పరిస్థితి అర్థం అవుతుందన్నారు. నారాయణ ట్యూషన్ మాస్టర్ నుంచి కష్టపడి వచ్చారని, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి స్కూటర్ మీద తిరుగుతూ కాంట్రాక్టరు పనులు ప్రారంభించి సంపాందించుకున్నారని తెలిపారు. అనిల్కుమార్ యాదవ్ నెల్లూరులో ఓడిపోతారనే నర్సరావుపేటకు పంపారని ఎద్దేవా చేశారు.

మీడియాతో మాట్లాడుతోన్న ఆనం వెంకటరమణారెడ్డి

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని రాళ్ల వీధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గుడిలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ఖజానా శేషయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు తిరువలూరి కష్ణమాచారి, కొమెర్ల విజయ్ కుమార్ ఆచారి, కొమెర్ల వెంకటేశ్వర్లు, అధ్యక్షులు వడ్లమాని శేఖర్ ఆచారి, ఉపాధ్యక్షులు మధిర మధు ఆచారి, మధువరం వెంకటేశ్వర్లు ఆచారి, కందుకూరి బ్రహ్మం ఆచారి, ప్రధాన కార్యదర్శి విప్పగుంట గురవయ్య చారి, అల్లూరి చంద్రశేఖర్ను యువజన అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేసింది. కందుకూరు పరిధిలో ఉన్న విశ్వ బ్రాహ్మణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిటికల్ కేర్ విభాగపు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఎసిఎస్ఆర్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో రూ.23.75 కోట్ల నిధుల వ్యయంతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులకు వర్చువల్ పద్ధతిని ప్రధాని నరేంద్రమోడి శంఖుస్థాపన చేశారు. ఆదివారం గుజరాత్లోని రాజ్కోట్ నుంచి నిర్మాణ పనులకు శంఖు స్థాపన చేశారు. 46204 చదరపు అడుగలలో నిర్మించనున్న ఈ విభాగానికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం , రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించనున్నాయి. కార్యక్రమంలో జెడ్పి ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కార్పోరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య, అడిషినల& డిఎంఅండ్హెచ్ఓ ఖాదర్వల్లి, వైద్యశాల సూపరింటిండెంట్ సిద్దినాయక్, వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్పర్సన్ సునంద ఉన్నారు.

కందుకూరు వైసిపి అభ్యర్థిత్వంపై

వెనక్కి తగ్గిన అరవింద యాదవ్..?

అధిష్టానం పరిశీలనో డాక్టర్ ఉమావల్లి యాదవ్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త కటారి అరవింద్ యాదవ్ ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆసక్తిగా లేదని తెలిసింది. రాజకీయ రంగ ప్రవేశాన్ని ఆమె అత్తింటి వారు వ్యతిరేకిస్తున్నారని వినిపిస్తోంది. ఆమెను తండ్రి వంకి పెంచలయ్య వైసిపిలో చేర్చారు. తన పరపతితో కందుకూరు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా నియామకం జరిగేలా చూశారు. తీరా చూస్తే చెన్నై, బెంగళూరులో కాపురం ఉంటున్న ఆమె అత్తింటి వారు అరవింద రాజకీయాల్లోకి వెళ్లడానికి ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అందువల్లనే నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులై తొమ్మిది రోజులు గడిచినా అరవింద ఇప్పటివరకు కందుకూరు నియోజకవర్గానికి రాలేదుంటున్నారు. వైసిపి ప్రధాన కార్యదర్శి విజయ్ సాయి రెడ్డి శనివారం నెల్లూరులో నిర్వహించిన పార్టీ ఇన్ఛార్జుల సమావేశానికి కూడా అరవింద హాజరు కాలేదు. అరవింద తండ్రి పెంచలయ్య ఆ సమావేశానికి వెళ్లారు. ఆయన ఆదివారం సాయంత్రం కందుకూరు వస్తున్నట్లు పాత్రికేయులకు సమాచారం ఇచ్చారు. అయితే కొద్ది సేపటికి కందుకూరు పర్యటన వాయిదా వేశారు. అరవింద లేకుండా తాను ఒక్కడినే కందుకూరుకి వెళ్తే ప్రశ్నలు ఎదురవుతాయనే పెంచలయ్య తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారని వినిపిస్తోంది. కుమార్తె కాకపోతే తానైనా కందుకూరు ఎన్నికల బదిలోకి దిగాలనేది వంకి పెంచలయ్య ఆలోచన. వైసిపి అధిష్టానం అందుకు సుముఖంగా లేదని తెలిసింది. ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేసిన సిరి గోల్డ్ కంపెనీ వెనుక వంకి పెంచలయ్య పరోక్ష హస్తము ఉందనే అరోపణలు ఈ నియోజకవర్గంలో వారం రోజులుగా వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పెంచలయ్యకు టికెట్ ఇవ్వరని తెలుస్తోంది. అరవింద యాదవ్ వెనక్కు తగ్గిన నేపథ్యంలో వైసిపి అధిష్టానం కాకు ఉమావల్లి యాదవ్ పేదను పరిశీలిస్తుంది. ఉమావల్లి యాదవ్ పుట్టినిల్లు ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల. మెట్టినిళ్లు కడప జిల్లాలో ఉంది. ఉమావల్లి ఆయుర్వేద వైద్యంలో డిగ్రీ చేశారు. ఆమె భర్త రైల్వే ఉద్యోగి. వారిద్దరూ విజయవాడలో కాపురం ఉంటున్నారు. ఉమావల్లికి రాజకీయాలపై ఆసక్తి మెండు. కొంతకాలం పాటు ఆమె భారత చైతన్య యువజన పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. కష్ణాజిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఆ పార్టీ తరఫున పోటీ చేయాలని ఆశపడ్డారు. గత కొద్దిరోజుల కిందట ఆమె భారత చైతన్య యువజన పార్టీ నుంచి బయటకు వచ్చారు. వైసిపి అధిష్టానానికి సన్నిహితులైన కొందరు ఇప్పటికే విజయవాడలో ఉమావల్లిని కలిశారు. ఆమె అభిప్రాయం అడిగారు. వైసిపి తరఫున బరిలోకి దిగడానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారు. అయితే అధిష్టాన పెద్దలు ఇంకా ఆమెను పిలిచి మాట్లాడలేదు. అరవింద్ యాదవ్ వెనక్కి తగ్గడం ఖరారైన తర్వాత ఉమావల్లిని పిలిచి మాట్లాడాలని అధిష్టానం పెద్దలు భావిస్తున్నట్లు తెలిసింది. ఈ పరిణామాలతో నియోజ కవర్గంలోని వైసిపి శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి కి బదులు యాదవ సామాజిక వర్గానికి ఈ నియోజకవర్గాన్ని కేటాయించాలని అధిష్టానం ఆలోచన చేసినప్పటికీ ఇప్పటివరకు ఆ సామాజిక వర్గానికి చెందిన సరైన అభ్యర్థి దొరకలేదు. అధిష్టానం ముందుగా కనిగిరి ఎంఎల్ఎ బుర్రా మధుసూదన యాదవును కందుకూరు బరిలో దింపాలని ప్రతిపాదించింది. అందుకు బుర్రా అంగీకరించలేదు. అరవింద యాదవను సమన్వయ కర్తగా నియమించినప్పటికీ ఆమె పునరాలోచనలో పడింది. ఇప్పుడు వైసిపి కందుకూరు అభ్యర్థి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

అరవింద యాదవ్

ఉమావల్లి యాదవ్



గాంధీజీ స్ఫూర్తితో రాణించాలి

ప్రజాశక్తి -పొదలకూరు

ఆర్యవైశ్యులు కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో రాజకీయ రంగంలోనూ రాణించాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని బోగోలు కష్ణారెడ్డి కల్యాణ మండపంలో ఆదివారం జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు మాట్లాడారు. మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సభాధ్యక్షులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మొగళ్లూరు వెంకట శేషయ్య వ్యవహరించారు. రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ప్రధాన కార్యదర్శి చందా వెంకటస్వామి, వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ , రూరల్ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తెలన్నాకుల ఆదినారాయణ, రూరల్ ఆర్యవైశ్య యుజన విభాగమ అధ్యక్షులు రాజ సురేంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా , రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి.ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

అరాచక పాలనకు చరమగీతం : టిడిపి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : టిడిపి, జనసేన అధిష్టానం ఉమ్మడిగా ప్రకటించిన ఎంఎల్ఎ అభ్యర్థుల జాబితాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అరాచక పాలన ఇంక సాగదని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 4, 7 డివిజన్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో ఆదివారం ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరారు. డివిజన్లో నారాయణకు అడు గడుగునా ఘనస్వాగతం లభిం చించింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడ ుతూ 4, 7 డివిజన్లలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీకి అనూ హ్యస్పందన వస్తుందన్నారు. రాష్ట్రంలో రౌడీ యిజంతో రాజ్యమేలు తున్నారని విమర్శించారు. వైసిపి పాలనలో ప్రజలకు పనులు చేయడం పక్కన పెడితే ఫోన్లు తీసేందుకే అధికారులు భయ పడుతున్నారన్నారు. ఆయా డివిజన్ల ఇన్చార్జ్లు ఉన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని సాలిపేటలో ఓ దుకాణంలో అక్రమంగా నిలవజేసి అమ్ముతున్న బ్రాందీ సీసాలను ఎస్ఐ లక్ష్మణ్రావు ఆదివారం దాడులు నిర్వహించారు. 11 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన శ్రీహరి అనే వ్యక్తి గత కొంతకాలంగా బ్రాంది బాటిల్స్ అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ దాడులు నిర్వహించి పట్టుకుని మద్యం వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'ఇంటూరి' ఇంటింటి ప్రచారం

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజ కవర్గంలోని కందుకూరు పట్టణం, 32వ వార్డు ఐఎస్ రావు నగర్ ఏరియాలో ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్ఛార్జి నాగేశ్వరరావు ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాక్షసపాలన నుంచి రక్షించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. జగన్ ధన దాహానికి కంపెనీలన్నీ పరారయ్యాయన్నారు. పరిశ్రమలు పెట్టడానికి ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గంలో భారీ స్థాయిలో అవినీతి జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పనులు నాసిరకంగా జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలపట్ల మహిళల్లో స్పందన చాలా బాగుందన్నారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, వార్డు నాయకులు కొమర రమణయ్య, ఓరుగంటి రామ్మూర్తి, ముప్పవరపు కష్ణ, గూండా వెంకట్రావు, వీరరాంబాబు, నరిశెట్టి సుబ్బారావు, బత్తిన ఆదెమ్మ గంజి వాసు, చుంచు వేణు తుమాటి రవి, పోతినేని హనుమంతరావు, రావి సరిత నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, ముచ్చు వేణు, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకష్ణ, షేక్ ఫిరోజ్, అత్తంటి శివకష్ణ, మచ్చ మనోహర్, గుమ్మ శివ, కంసాని మయూరి, వేముల ఫణీంద్ర ఉన్నారు.

ఉలవపాడు : బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండలంలోని కరేడు పంచాయతీలోని ఉప్పరపాలెంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. కందుకూరు నియోజ కవర్గ టిడిపి ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన నాగేశ్వరరావుకు కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. మెయిన్ రోడ్డు వద్ద ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు. మహిళలు, యువకులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, చేతివత్తుల వారు... ఇలా అన్ని వర్గాల ప్రజలను నిలువునా ముంచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. రాబోయే తెలుగుదేశం జనసేన ప్రభుత్వంలో ఉప్పరపాలెం గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కన్నా ప్రసాదు, స్థానిక నాయకులు గంజి హరికష్ణ, కొట్టే బ్రహ్మయ్య, గంజి డేవిడ్, రామకోటయ్య, ఎలమందయ్య, శివ, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, పార్టీ నాయకులు చిట్టా బంగారురెడ్డి, మెట్ట శ్రీనివాసరెడ్డి, కత్తి కొండయ్య, కత్తి శ్రీనివాసులు, కత్తి మహేష్, బాలమురళి, కొల్లి వెంకటరమణ, మల్లవరపు వెంకట్రావు, శ్రీధర్, కత్తి వెంకటేశ్వర్లు, ప్రసాద్, గడ్డం నవీన్, గొల్లపోతు రమణయ్య ఉన్నారు.

ఉలవపాడులో..

మాట్లాడుతున్న పి వి సునీల్‌కుమార్

దళితవాడల్లో పంచాయతీల ఏర్పాటే లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

దళితవాడల్లో పంచాయతీల ఏర్పాటే తమ ప్రధాన లక్ష్యం, అజెండా అని దాని సాధన కోసమే అంబేద్కర్ ఇండియన్ మిషన్ ఏర్పాటైందని డిజిపి ఫైర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఎపి వి సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో దళితవాడ ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు కోసం సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ఆర్టీసి నుండి పెద్దపత్తుల ర్యాలీతో సభా కార్యక్రమానికి చేరుకున్నారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గజమాలను వేసి నివాళ అర్పించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డిజిపి పివి సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఇందుకోసం తిరుగుతూ దళితవాడ పంచాయతీతో వచ్చే ప్రయోజనాలు ఏమిటో ఎఐఎం వలంటీర్లు, కార్యకర్తలు, నాయకులు చెప్పారన్నారు. అందువల్ల ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో దళితవాడ పంచాయతీ అంటే తెలియని వాళ్లు ఎవరు లేరని ముఖ్యంగా దళితులు అని అన్నారు. తమ దళితులకు దళితవాడ పంచాయతీలు ఇవ్వడానికి ఎవరైతే సహకరిస్తారో వారికే తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. దళితవాడల్లో పంచాయతీలు ఏర్పాటు అయ్యేంతవరకు తమ పోరాటం కొనసాగుతూ ఉంటుందని తెలిపారు. తమకు ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేదని, తమ సంఘం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలియజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియన్ మిషన్ స్టేట్ మెంబర్ చింతల రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు ఆకారపు శివ, జిల్లా కన్వీనర్ పద్దెల మురళి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నందా ఓబులేసు, డివిజన్ కన్వీనర్ కొండయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోతి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు

మేకపాటికి ఘనస్వాగతం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదివారం విజయ సంకల్పయాత్రను రంగనాయకుల దేవస్థానం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సర్పంచ్ ఆధ్వర్యంలో యువకులతో భారీ ర్యాలీ నిర్వహించడంతోపాటు మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెయిన్ బజార్‌లోని షాపు యజమాలను మేకపాటి రాజగోపాల్ రెడ్డి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను మహిళలకు వివరించి జగనన్నను మరోమారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ప్రకాశం జిల్లా మేదరమెట్లలో మార్చి 3న జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గదియాల్చి ఎస్దాని, సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, అక్కుల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీనివాసులు, వైసిపి నాయకులు రియాజ్, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-నెల్లూరుఅర్బన్

శ్రీ గణేష్ సేవామిత్ర మండలి 2024 నూతన సేవా కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఎన్‌టిఆర్ నగర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాలి శ్రీధర్ మాట్లాడుతూ నూతన సేవా కార్యవర్గంతో మరి ఎంతమంది పేదలకు అండగా నిలవడానికి సేవా కార్యవర్గం మొత్తం సిద్ధమైందని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు దండి సుమన్, సెక్రటరీ పరంధామయ్య, ప్రసాద్, దిలీప్ అహ్మద్, మనోహర్ ప్రసన్న, రాజేష్ మిగతా సేవాసభ్యులు పాల్గొని ప్రమాణ స్వీకారం చేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-నెల్లూరుఅర్బన్

నగరంలోని 11వ డివిజన్ జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షులు దాసరి వెంకటరమణ వారి మిత్రులు ఆదివారం సరియు అధినేత రాజ్ కుమార్ సహకారంతో నగర అభ్యర్థి ఖలీల్, ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. జనసేనలో ఉండి మోసపోయాయని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నగర ఎంఎల్‌ఎ అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్న అభివృద్ధి, అలానే ప్రజలకు ప్రతి గడపకు చేరుతున్న సంక్షేమ పథకలు చూసి పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఖలీల్, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా కష్టకాలంలో ప్రభుత్వ పథకాలు ద్వారా ప్రజలను ఆదుకున్న నేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రతీ గడపకు అందుతున్న సంక్షేమ పథకం చూసి ప్రజలు మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. రాష్ట్రంలో, నగరంలో జరుగుతున్న అభివృద్ధి చూసి కొత్తగా పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో కొత్తగా చేరుతున్న వారికి ప్రత్యేక స్థానం లభిస్తుందని వారికి పార్టీ అండగా కూడా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గోతం అరుణ బాలకృష్ణ, రాఘవయ్య, కిన్నెర ప్రేమ్‌కుమార్, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పక్కాగా 'పది' పరీక్షల నిర్వహణ

జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థి జీవితంలో పది పరీక్షలు ఎంతో కీలక భూమికను పోషిస్తాయి. ఈ ఫలితాలు ఎంతో మంది విద్యార్థుల జీవితాన్ని అనుహ్యమైన మలుపులు తిప్పుతుంది. ఈ నేపథ్యంలో మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరగనున్న పది పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాటల్లో...

ఇంటర్వ్యూ

ప్రశ్న. ఈ విద్యా సంవత్సరం పది పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరు కానున్నారు.. ఎన్ని పరీక్షా కేంద్రాలు సిద్ధం చేస్తున్నారు..?

జవాబు. ఈ ఏడాది పది పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. జిల్లా మొత్తంగా 176 పరీక్షా కేంద్రాలను పక్కాగా సిద్ధం చేశాం. ఈ ఏడాది 32,834 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ పరీక్షల్లో ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. అందులో భాగంగా ఈ పరీక్షల్లో ఎటువంటి అవకతవకలకు చోటివ్వకుండా పక్కాగా నిర్వహించేందుకు, పర్యవేక్షణ చేసేందుకు 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఇప్పటికే సిద్ధం చేశాం.

ప్రశ్న. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి చర్యలు తీసుకున్నారు.. పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. పరీక్షలు జరుగుతున్నంత సేపు ఆయా కేంద్రాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్తు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరాము. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతుల కల్పనకు కార్పొరేషన్, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశాం. ఈ కమిటీలు జిల్లాలో పది పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పాఠశాలలను సందర్శించి ఆయా కేంద్రాల్లోలో అన్ని వసతులు ఉన్నాయో లేదో గుర్తించి సర్టిఫికెట్లను సైతం అందజేశారు.

ప్రశ్న. ఈ పరీక్షల్లో అవకతవకలు జరగకుండా నివారించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. పది పరీక్షా కేంద్రాలల్లో విద్యార్థిని, విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడకుండా నివారించేందుకు విద్యాశాఖ గట్టి చర్యలు తీసుకుంది. ఈ చర్యలను కట్టడి చేసేందుకు ప్రశ్నా పత్రం మీద క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటుంది. పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఎటువంటి అనుమా నాలు వచ్చినా, ఎవ్వరి వద్దనైనా ప్రశ్నా పత్రాలు ఉన్నట్లు గుర్తించినా ఆ పత్రాలను స్వాధీనం చేసుకోని, వాటిపై ముద్రించి ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే పూర్తి వివరాలు బహిర్గతమవుతా యన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే విద్యార్థి హాల్ టికెట్, పేరు, ఏ సెంటర్ నుంచి లీక్ అయింది వెంటనే అధికారులు గుర్తిస్తారన్నారు. ఆర్‌టిసి అధికారుల సహకారంతో ఆర్‌టిసి బస్సులల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించాం. ఈ ఉచితం పది పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్ ఆర్‌టిసి కండెక్టర్‌కు చూపించి సద్వినియోగం చేసుకోవ చ్చు. సమస్యాత్మక, అతిసమస్యాత్మక కేంద్రాలల్లో పరిస్థితులను అనుక్షణం పరిశీలించేందుకు సిసి కెమోరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించేందుకు అధికారులను సైతం నియమించాం. పరీక్షా కేంద్రాల వద్దకు పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు పరీక్షా సమయం కంటే గంట ముందుగా హాజరుకావాల్సి ఉంటుంది.

దుప్పట్లు వితరణ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో ముసునూరు నివాసులు మదమంచి సత్యనారాయణ జ్ఞాపకార్థంగా వారి సతీమణి లక్ష్మి ఇదుకుంటు నిరుపేదలకు, సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు మొత్తం 150 మందికి ఆదివారం అన్నదానం చేసి, దుప్పట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు రామాంజనేయులు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు ఎమ్ అజిత్ బాబు, ఎమ్ఎవిఎన్ ప్రసాదరావు, సురేష్ కృష్ణ కోటింగ్ అధినేత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు, సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ఆకలి తీర్చడమే కాకుండా దుప్పట్లు కూడా వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాత లక్ష్మికి సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

ముస్లిములకు టిడిపి అన్యాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న షేక్ దస్తగిరి అహ్మద్

ముస్లీం మైనారిటీలను మోసం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్.దస్తగిరి అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లీం మైనారిటీలు దాదాపు 10శాతం మంది ఉంటే వారిని కరివేపాకు లాగా వాడుకోవడం తప్పితే వాళ్లను పైకి తీసుకుని వచ్చి వాళ్ల కాళ్ళ మీద వాళ్లు నిలబడే లాగా చేసే ధైర్యం చంద్రబాబుకు లేదని విమర్శించారు. టిడిపి టికెట్ల పంపకంలో 10శాతం మంది జనాభా ఉన్న ముస్లిములకు కేవలం ఒక్కటంటే ఒక్క సీటును విదిలించాడు అంటే వారిపై ఉన్న ప్రేమ ఏమిటో చంద్రబాబుకు అర్థమవుతుందన్నారు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మైనారిటీకి కూడా మంత్రి పదవి ఇవ్వని ఘనత చంద్రబాబుదే కేవలం ఎన్నికల ముందు ప్రజలకు చూపించడానికి మంత్రి పదవి ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో మైనారిటీలకు నమ్మకాద్రోహం జరిగిందని మైనార్టీలందరూ మేల్కొని చంద్రబాబు నాయుడుకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

'కాకర్ల'ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడిగా ఉన్న ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామంలో ఆదివారం వరికుంట పాడుకు చెందిన పలువురు టిడిపి నాయకులకు కలిశారు. ఇక్కడ ఉన్న పరిస్థితులను ఆయనకు వివరించారు. అయన కలసికట్టుగా పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగుర వేసేవిధంగా అందరూ కృషి చేయాలని కలిసిన నేతలకు సూచించారు. మాధవ, శివరామిరెడ్డి, సుంకర రాధా, అరుణ, తదితరులున్నారు.

ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని బిటిఎ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బహుజన టీచర్స్ అసోషియేషన్ బోగోలు మండల సర్వసభ్య సమావేశం కోవూరుపల్లి పంచాయతీ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పిఎఫ్ బాకాయిలు, డిఎ, ఎపిజిఎల్ఐ బకాయిలను వెంటనే విడుదల చేసి 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు మణిసుబ్బు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అయిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, టీచర్ నియామకాల్లో తిరిగి అప్రెంటీస్ విధానాన్ని పునరుద్ధరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దానికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బోగోలు మండల బిటిఎ అధ్యక్షులు ఆవుల కిషోర్ మాట్లాడుతూ మహనీయులైన మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు, సమసమాజం కోసం, కులరహిత సమాజం కోసం ప్రతి ఒక్క బిటిఎ సభ్యుడు పాటుపడాలని కోరారు. సభ అధ్యక్షుడు చెముడుగుంట కృష్ణ మాట్లాడుతూ బోగోలు మండలంలోని టీచర్స్ కు ఏమి అవసరం వచ్చినా బిటిఎ సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో బిటిఎ గౌరవాధ్యక్షులు గంగాధర్, జిల్లా కార్యదర్శులు టి.రవి, సిహెచ్.సుదర్శన్, జె.సత్యం, కె.క్రిష్ణప్రసాద్, మండల కోశాధికారులు సురేష్‌బాబు, కుడారి మస్తాన్, మండల ఇసి మెంబర్లు నిత్యపూజయ్య, మహేష్, రాజమౌళి, హరిక్రిష్ణ, కిషోర్, చిట్టేటి శ్రీనువాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిటిఎ నాయకులు

మాట్లాడుతున్న ఎ కె సుందర్‌రాజు

వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రతిరోజూ గంటపాటు వ్యాయామం చేయడం మంచిదని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎకె సుందర్ రాజ్ అన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో నివాసం ఉంటున్న బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కర్రెద్దుల రాజేష్ పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శశి కుమార్, గౌరవ అధ్యక్షులు ఎకె సుందర్ రాజ్ మాట్లాడుతూ కర్రెద్దుల రాజేష్ విజయవాడలో ఉంటున్న బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆదరిస్తూ ప్రతినెలా సభ్యత్వ రుసుము పంపిస్తూ అసోసియేషన్‌కు అండగా ఉన్నాడని, వారికి బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే టి.ఎక్స్.ఆర్ డిపార్ట్‌మెంట్ క్రికెట్ టీమ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, శ్రీను, పి.జీవన్ కుమార్, జనార్ధన్, కుందుర్తి శ్రీనివాసులు, ప్రభాకర్, బర్నాడ్, రవి, నాగరాజు, అసోసియేషన్ సభ్యులు, రైల్వే టి.ఎక్స్.ఆర్. సభ్యులు, ఫుట్‌బాల్ క్రీడాకారులు, రైల్వే శ్రాంతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని 23వ వార్డు ఇన్‌ఛార్జి వర్ధినేని వెంకటేశ్వర్లు, అంబటి కిషోర్, గోసు రవి సమక్షంలో షేక్ రమీజ్‌ల ఆధ్వర్యంలో భారీగా యువత చేరి బైక్‌ర్యాలీ చేపట్టారు. అనంతరం భారీ బాణాసంచా పేల్చి, సంబరాలు నిర్వహించారు. వార్డు ఇన్‌ఛార్జి వర్ధినేని వెంకటేశ్వర్లు నాయుడు, అంబటి కిషోర్, గోసు రవి, షేక్ రమీజ్ ఆధ్వర్యంలో కొత్తగా ఓటు వచ్చిన వారు అలాగే వైసిపి పార్టీని వీడిన వారు దాదాపు 100మంది యువకులు, వార్డు ప్రజలు టిడిపిలోకి చేరారు. కావలి టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల నుండి యువత తనకు మద్దతు తెలపడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేయగల చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, అందుకోసం కావలి నియోజకవర్గంలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిరిపురం గ్రామం వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు జరిగాయి. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షేక్ సుల్తాన్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులు వైసిపిని వీడి భారీగా తెలుగుదేశంపార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి, తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

టిడిపి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కావ్యక్రిష్ణారెడ్డి

పెద్ద ఎత్తున ముస్లింలు మద్దతు తెలపడం పట్ల కావ్యా క్రిష్ణారెడ్డి వారికి ధన్యవాదాలు తెలిపారు. షేక్.చాన్ బాషా, మౌలాలి, నబీ బాషా, కరీం బాషా, రఫీ, షాకీర్ ఆలీ, పెద్ద మౌలాలి, షాకీర్ బాషా, కరీంబాషా, హజరత్, యాసిన్, నజీర్, ఖాలేషా, ఖాదర్ బాషా, బాజీ, బాషా, రఫీ (కూల్), తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

కావలి పట్టణం 27వ వార్డులోని వైసిపి ముఖ్య నేతలు, మత్స్యకారులు 27వ వార్డు ఇన్‌ఛార్జి హరికృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపికి చెందిన వాయిల చంద్రహాస్, తానంగారి బాబు, ఆవుల బాలరాజు, ఆవుల గోవింద్, కాటంగారి ఇజ్రాయిల్, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

మలివిడతలోనూ జనసేనకు సీట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో టిడిపి - జనసేన పొత్తులో భాగంగా టిడిపి 94 స్థానాల్లో, జనసేనకు మొత్తం 24 అసెంబ్లీ, 3 ఎంపి సీట్లు కేటాయించడంపై కార్యకర్తలకు అసంతృప్తిగా ఉన్నారని, మలివిడత జాబితాలో మరికొన్ని అసెంబ్లీ స్థానాలు జనసేనకు కేటాయించాలని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ మధ్య రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి కెమెరామెన్ పైన దాడిని, అదేవిధంగా కర్నూల్ పాణ్యం ఈనాడు ఆఫీస్‌పైన జరిగిన దాడిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కావలిలో జనసేన - టిడిపి పొత్తులో భాగంగా టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డికి టికెట్ ఇచ్చినందుకు జనసేన పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పోకల చంటి, లక్ష్మణ్, రామకృష్ణ, బచ్చు ప్రసాదరావు, ఆనాల బ్రహ్మయ్య, పోలయ్య, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

కావ్యక్రిష్ణారెడ్డి తీరు హాస్యాస్పదం

ప్రజాశక్తి-కావలి

టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తన చీప్ పాలిటిక్స్‌లో భాగంగా 16వ వార్డులోని ఒక వ్యక్తిని తెచ్చుకుని, అతనికి పచ్చ కండువా కప్పి, ఆయన నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డికి బంధువు అని, ఆయన 25వవార్డు వైసిపి వ్యక్తి, టిడిపిలో చేరాడని తన సొంత మీడియాతో ప్రెస్‌నోట్‌లు రాయించి పత్రికలకు పంపుకుని, ప్రచురించు కోవడం హాస్యాస్పదంగా ఉందని వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి విమర్శించారు. ఆదివారం తనకు చెందిన ఉదయగిరి రోడ్డు పక్కన ఉన్న ప్రజాసేవా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన బావమరిది వాసిపల్లి రవీంద్రా రెడ్డి, బి టెక్, ఎం.టెక్, పి.హెచ్.డి. చేసి ఆర్.ఎస్.ఆర్. ఇంజనీరింగ్ కాలేజ్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. అంతేగానీ 16వ వార్డులోని వింత వెంకటేశ్వర్లు రెడ్డికి పసుపు కండువా కప్పి, తన బావమరిది అని చెప్పుకుంటే ఆ అవగాహనపై అనుమానం కలుగుతుందని ఎద్దేవా చేశారు. విషయం తెలుసుకోకుండా తనపై తప్పుడు రాతలు రాస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేగాక తన 25వ వార్డులో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి 2 దఫాలు పోటీ చేస్తే, భారీ మెజారిటీ తెచ్చామన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో కూడా మెజారిటీ తెచ్చి, మూడో దఫా కూడా రామిరెడ్డిని హ్యాట్రిక్‌గా గెలిపించుకుంటామని సవాల్ చేశారు. సమావేశంలో 25వ వార్డు ప్రజలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి

రాజకీయ పార్టీలు మహిళలకు ఏం చేస్తారో చెప్పాలి

- కావలి ఉమెన్స్ ఫోర్స్

ప్రజాశక్తి-కావలి

2024 సాధారణ ఎన్నికల్లో పోటీచేసే ప్రతీ రాజకీయ పార్టీ తాము మహిళల కోసం ప్రత్యేకంగా తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఏం చేస్తారో ప్రకటించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు డిమాండ్ చేసారు. ఇప్పటివరకు ఉచితంగా ఇచ్చేవి కాకుండా, మహిళల సాధికారత, స్వావలంబన, మాన-ప్రాణాలకు భరోసా, మహిళల సర్వతోముఖాభివృద్ధికి ఏ రాజకీయ పార్టీ ఏమి చేస్తుందో స్పష్టంగా చెప్పాలని కోరారు. చెప్పిన మాటలు గాలిలో దీపాలు కాకుండా అమలు చేయాలన్నారు. మహిళలపై నేరాలకు ప్రేరేపిస్తున్న మద్యంపై సంపూర్ణంగా నిషేధం విధిస్తామని ప్రకటించాలన్నారు. ఈ హామీకి కంకణబద్దులు కావాలని కోరారు. అలా ప్రకటించిన పార్టీకే ఓటు వేసేలా మహిళలకు కావలి ఉమెన్ ఫోర్స్ పిలుపునిచ్చే కార్యక్రమాలను 'ఐద్వా' వంటి మహిళా సంఘాలతో కలిసి ఏర్పాటు చేసే ప్రయత్నాలకు మేము మద్దతునిస్తామని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు సి.శారద, ఫాతిమా, నూర్జహాన్, సుజాత, పుష్పాంజలి, లావణ్యాలు తెలిపారు.

కైలాస రథం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణ ప్రజల కోసం ఎంతో శ్రేయస్కరమైన ప్రయోజనకరమైన బృహత్తర కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర రెడ్డి గతేడాది క్రితం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి సేవలు అందజేస్తున్నారు. అలాగే మృతి చెందిన పేదలకు మట్టి ఖర్చులకు గానూ పదివేల రూపాయలు ఇష్టం ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుంటున్నారు. ఆ సేవా కార్యక్రమాల్లో భాగంగా మృతదేహాన్ని మోసకెళ్లలేని పరిస్థితిలో ఉన్న ప్రజల కోసం కైలాస రథాన్ని ఏర్పాటు చేశారు. ఈ రథం ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ కైలాస రథం మార్చి రెండో తేదీ ప్రారంభిస్తారు. అప్పటినుండి ప్రజలకు అందుబాటులో ఉంటుందని, మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల ప్రజలు వినియోగించవచ్చని తెలిపారు. నాలుగు ఫ్రీజర్లు ఏర్పాటు చేశారు. అనుమసముద్రంపేటకు-1 ఆత్మకూరు ముస్లిం సోదరులకు - హిందువుల కోసం ఫ్రీజర్లు ఏర్పాటు చేశారు. వాటిని తీసుకువెళ్లి తీసుకొచ్చి అప్పగించే బాధ్యత వాళ్లదే, ఫ్రీజర్ ఉచితమే కానీ, దానిని తీసుకెళ్లడానికి అయ్యే ఖర్చు వాళ్లే భరాయించాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాంపల్లి ప్రసాద్‌రెడ్డి, శేషారెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని ఓడిస్తాం.. : పోలంరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు : వైసిపి నాయకులు చేస్తున్న విమర్శలకు ధీటుగా ఆ పార్టీని ఓడించి టిడిపి అధికారంలోకి తీసుకొచ్చి వారికి బుద్ధి చెబుతామని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. కోవూరు పట్టణంలోని ఆదివారం జరిగిన ప్రతీ అడుగు 110వ రోజు పాదయాత్రలో భాగంగా ఆయన విలేకర్లు సమావేశంలో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో అన్నివస్తువులపై అధిక ధరలు పెంచి ప్రజలపై పెనుభారాన్ని మోపి మోసం చేస్తున్న వైసిపికి త్వరలోనే ప్రజాతీర్పు ఇవ్వనున్నట్లు తెలిపారు. సహజ సిద్ధమైన వనరులను దోచుకొని డబ్బులు రూపేణా దాచుకొంటున్న జగన్‌మోహన్ రెడ్డికి ఇక్కడ ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డికి తగు నిర్ణయం ప్రజలే ఇస్తారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అమరావతిగా రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేస్తుందన్నారు. టిడిపి మంచి పాలన ఇవ్వనున్నందున కోవూరులో భాస్కరావు, మోహన్ రావు, రవి, మరి కొందరు టిడిపిలో చేరారని తెలిపారు. వీరికి టిడిపి అండగా ఉంటుందన్నారు. టిడిపి మండల కన్వీనర్ ఇంతా మల్లారెడ్డి, నాయకులు నాటకరాణి వెంకట్, తిరుమూరు అశోక్ రెడ్డి, పాలూరు వెంకటేశ్వర్లు, జహంగీర్, శ్యాం, బాల రవి, గాదిరాజు అశోక్, హరి, యాకసిరి వెంకటరమణమ్మ, ఉవ్వూరు వేణు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వంసిద్ధం

- ఆర్ఐఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

మార్చి 1వ తేదీ నుండి జరిగే ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ పరీక్షల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఆర్ఐఒ శ్రీనివాసులు తెలియజేశారు. సమస్యాత్మకేంద్రాలలో సమర్థవంతమైన ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ప్రతీ విద్యార్థిని పోలీసులతో చెకింగ్ చేయించి పరీక్షా హాల్లోకి పంపిస్తామని తెలిపారు. ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఏమేమి చర్యలు తీసుకున్నారో మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే..

ప్రశ్న. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎంతమంది పరీక్షలు రాస్తున్నారు. ఎన్ని సెంటర్లను ఏర్పాటు చేశారు?

జవాబు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలకు చెందిన మొదటి, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ చదివే 52,076 మంది విద్యార్థులున్నారు. వారందరూ పరీక్షలు రాస్తున్నారు. వారి కోసం జిల్లాలో 81 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాము. ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు మార్చి 1వ తేదీ నుండి పరీక్షలు ప్రారంభమవుతాయి. జనరల్ 19,567మంది విద్యార్థులు, ఒకేషన్లో 1954 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.

ప్రశ్న. పరీక్షల నిర్వహణకు సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించారా?

జవాబు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రతి సెంటర్లో స్క్వాడ్‌ను నియమించాం. వీరితోపాటుచీఫ్, ఫ్లైయింగ్, సిటింగ్ స్క్వాడ్లను కూడా నియమించాము.

ప్రశ్న. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక సెంటర్లు ఎన్ని ఉన్నాయి. ఎన్నిసెంటర్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు?

జవాబు. జిల్లా వ్యాప్తంగా ఏడు సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించాము. మాస్ కాపీయింగ్ జరగకుండా పూర్తి భద్రతా చర్యలు చేపట్టాము. సమర్థవంతమైన ఇన్విజిలేటర్లను నియమించి తగు చర్యలు తీసుకుంటాము. పోలీసులతో ప్రతి విద్యార్థిని చెకింగ్ చేసి పరీక్ష హాలులోకి పంపిస్తాము. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. మాస్ కాపియింగ్‌కు తావు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాము.

ప్రశ్న. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి మౌలిక వసతులు ఏర్పాటు చేశారు?

జవాబు. వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తాము. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా తాగునీరు, డెస్కులు, కరెంటు సరఫరా, ఫ్యాన్లు టాయిలెట్స్, వంటి పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేశాము. అంతేకాకుండా ప్రతి సెంటర్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టాము. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాము. విద్యార్థులు ఆహ్లాదకరంగా పరీక్షలు రాసుకునేందుకు కట్టుదిట్టంగా అన్ని చర్యలు తీసుకున్నాము. ఏ సమస్య వచ్చినా నిర్భయంగా సమస్యలు తెలిపేందుకు 0861 230312 అనే ఫ్రీ నెంబర్‌కు ఫోను చేసి తెలుపవచ్చు.

ప్రశ్న. దూరప్రాంత విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు చేరుకోనేందుకు ఏ రకమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు?

జవాబు. ఆర్‌టిసి అధికారులతో చర్చించి ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణం చేసే విధంగా అమలు చేశాము. విద్యార్థులు సరైన సమయంలో వచ్చి బస్సులో ప్రయాణించి పరీక్ష కేంద్రాలకు చేరుకోవచ్చు. విద్యార్థులు పరీక్ష సమయంలో నిర్లక్ష్యం చేయకూడదు. హడావిడిగా పరీక్ష కేంద్రాలకు రాకుండా సమయపాలన పాటించి పరీక్షకు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. 9 గంటలు దాటి అర నిమిషం ఆలస్యం వచ్చిన అనుమతించం.

ముఖాముఖి

విరాళం అందజేస్తున్న దృశ్యం

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీ స్కందపురి జనార్ధన స్వామి వారి రాజగోపురం కలశ ప్రతిష్ఠ కార్యక్రమం, ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కీర్తిశేషులు మద్రిపూడి పోతురాజు ధర్మ పత్ని పున్నమ్మ జ్ఞాపకార్థం శ్రీనివాసులు, ప్రసాదు రు 25000 విరాళం అందజేశారు. పిడికిటి వెంకటేశ్వర్లు ధర్మపత్నిసామ్రాజ్యం రూ. 25000 విరాళం అందజేశారు.

అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 6 కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది. రూ. 4 కోట్లతో నిర్మించే అనివేటి మండపనిర్మాణానికి ఆదివారం కీర్తిశేషులు చీదెళ్ల సత్యనారాయణ ధర్మపత్ని సౌభాగ్య లక్ష్మి పేరు మీద వారి కుమారుడు చీదెళ్ల రాజా రూ 10,116లు విరాళాన్ని అందజేశారు.ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు, పిడికిటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

జనసేన జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

రూరల్ పరిధిలోని 30 వ డివిజన్ నక్కగోపాల్ నగర్‌లిలో జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో వీరమహిళ నాయకురాల నాగరత్నం యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, స్థానిక వీర మహిళలు నందిని, భారతి, రేణుక, ప్రసన్న, ఇందిర, కస్తూరి, కష్టవేణిలతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాష్ట్ర కార్యదర్శి సుందరరా మిరెడ్డి, కావలి ఇన్చార్జి అలహరి సుధాకర్, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వై రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి కె కష్టారెడ్డి, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు మార్కెట్ సురేష్, ఆల్ ఇండియా చిరంజీవి యువత ఉపాధ్యక్షులు పీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరికుమార్ రెడ్డి, మేకల ప్రవీణ్, జన సైనికులు వెంకటగిరి కోన రవిశంకర్, అరవ రాజేష్, చిత్తూరు రాము, నాని,ప్రశాంత్ గౌడ్, ఉన్నారు.

'పాలపిట్ట' కావ్య సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

పాలపిట్ట కవి కిషోర్ హృదయ భాష వినిపిస్తోందని ప్రముఖ కవి, సాహిత్య విశ్లేషకులు బీరం సుందరరావు పేర్కొన్నారు. పాలపిట్ట దీర్ఘ కావ్యం సమీక్ష చేస్తూ సమాజంలో సామాజిక ఆర్థిక, రాజకీయ పరమైన విషయాలు ఈకావ్యంలో ప్రస్తా వించారు. అస్తవ్యస్త సమాజాన్ని బాగుచేసే పని ఈకావ్యంలో చేస్తారు కవి కిషోర్ అని పేర్కొన్నారు. పాలపిట్ట దీర్ఘ కావ్యం ఆవిష్కరణ సభ కందుకూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు చేతులు మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కనకారావు మాట్లాడుతూ సమాజం మార్పు కోసం అనేక విప్లవ, బహుజన ,సామాజిక ఉద్యమాలతో నిత్యం చైతన్యవంతంగా వుండే కిషోర్ పాలపిట్ట దీర్ఘ కావ్యం ద్వారా సాహిత్యకారుడిగా అవతరించాడు అంటే అతిశయోక్తి కాదు అన్నారు. పాలపిట్ట దీర్ఘ కావ్యం ద్వారా సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతూ సాగిందన్నారు.

ఇంతటి అద్భుతమైన గొప్ప కావ్యం రాసిన కిషోర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా ఉన్నతమైన సాహిత్యం కిషోర్ కలం ద్వారా వెలువడాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కళ్యాణ భారతి సాహిత్య సంస్థ అధ్యక్షుడు యు.వి. శేషయ్య అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో అనేక మంది కవులు, రచయితలు ఉన్నా దీర్ఘ కావ్యం రాసిన మొట్ట మొదటి కవి ముప్పవరపు కిషోర్ ఆయన ఈ ప్రాంతం చారిత్రక నేపథ్యంలో పాలపిట్ట కావ్యం వెలువరించి కవులకు ఆదర్శనీయుడు అని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సైన్స్ లైబ్రేరియన్ కొండలరావు మాట్లాడారు.

పాలపిట్ట దీర్ఘ కావ్య సంపుటిని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాహిత్యాభిలాష దామా. వెంకటేశ్వర్లు, రేషనలిస్ట్ పి.వి. శేషారావు, సామాజిక వేత్త గేరాచిరంజీవి , కష్ట బలిజ కార్పోరేషన్ జిల్లా ప్రెసిడెంట్ పాశం కొండయ్య,అమ్మ వెల్ఫేర్ బి.వి రమణ, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి ఈశ్వరీభూషణం, కళ్యాణ భారతి సాహిత్య సంస్థ మాల్యాద్రి, శేషగిరిరావు, అన్నమయ్య సాహిత్య సంస్థ అధ్యక్షుడు ఇనకొల్లు మస్తానయ్య మంచుపొగ కవి ఉమ్మడి శెట్టి నాగేశ్వరరావు, మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాలేటి సుచరిత, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కళ్ళగుంట మోహన్ రావు,కె.వెంకటేశ్వర్లు,సంఘా మహేంద్ర, సామాజిక వేత్త పాలేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రచయిత కుటుంబానికి ఘన సన్మానం చేశారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ 25వ వార్డుకు చెందిన కావలి పట్టణ బిజెపి మాజీ ఉపాధ్యక్షులు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ పొన్నగంటి మురళి ఆదివారం బిజెపిని వీడి టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డికి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు

తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం కావలి పట్టణ కమిటీ అధ్యక్షులు గువ్వాడి ఓంకారా చారి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణుల మనసు నిండా టిడిపి ఉందని, హృదయం నిండా కావ్య క్రిష్ణారెడ్డి ఉన్నారన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఏ నరసింహారావు, ట్రెజరర్ బి.శివాచారి, విశ్వబ్రాహ్మణ సాధికారత సమితి కావలి నియోజకవర్గ కన్వీనర్ ఎన్ శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.